31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 09 అక్టోబర్ 2025 పేజీలు : 8

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

◆భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరు పరిశీలన



చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 8 : జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదాంను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగు తుందని గోడౌన్లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతిక పరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

### ఉచిత హృదయ శిబిరం

## ఏర్పాటు అభినందనీయం




◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 8 : సాయి స్వస్థ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత హృదయ శిబిరం ఏర్పాటు అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రంలో సాయి స్వస్థ వెలినెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టకతో వచ్చే హృదయ సంబంధిత వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని, పేద ప్రజలు ఆపరేషన్లు చేయించుకునే స్తోమత ఉండదన్నారు. ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్నెస్ ఆధ్వర్యంలో పుట్టకతో వచ్చే హృదయ సంబంధిత వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినం దనీయన్నారు.ప్రజలు 2లో

### పటిష్టమైన ప్రణాళికతో

## స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణ

◆ఎన్నికల నియమావళి పై ప్రతి పోలీసు అధికారికి అవగాహన ఉండాలి

◆పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 8 : నేర విచారణ సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను సమర్థవతగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవలసిన చర్యలపై, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవలసి చర్యలు వివరించారు.ఎన్నికల నియమావళి, ప్రవర్తన పై ప్రతి పోలీసు అధికారి అవగాహన పెంచుకొని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, జిల్లాలో పోలింగ్ కేంద్రాలు వాటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, నార్మల్ పోలింగ్ కేంద్రాలలో, ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రని సందర్శించి వాటి స్థితిగతులు భౌగోళిక పరిస్థితుల గురించి తెలపాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని తెలిపారు.గత ఎన్ని కల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదైన వ్యక్తులు, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర 2లో

## తెలంగాణను అన్ని రంగాల్లో వెనక్కి నెడుతున్నారు

◆ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

◆కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



చురకలు విలేకరి, మెట్ పల్లి, అక్టోబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో వెనక్కి నెడుతుందని,ప్రజలకు ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు.



బుధవారం మెట్పల్లి మండలంలోని నెల్లుల్ల గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను గ్రామస్తులకు ఎమ్మెల్యే డా.సంజయ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అబద్ధమైందని, ఎన్నికల ముందుకు ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటి అమలు చేయలేక పోయిందన్నారు.రైతులు,మహిళలు, యువత,వృద్ధులు,ప్రతి వర్గానికి కాం గ్రెస్ ప్రభుత్వం బాకీపడిం దన్నారు. ప్రజలే ఈ బాకీ 2లో

## "బుధవారం బోధన"కు ప్రాధాన్యత ఇవ్వాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠిన మైన అంశాలు, పాఠాలు నేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. జడ్పీహెచ్ఎస్ లో "బుధవారం బోధన"లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు.ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ప్రతి విద్యార్థితో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠాలు చదవడంలో మెళకువలు నేర్పారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశిం చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థ వంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. విద్యార్థులు కష్టతరమైన పాఠం పట్ల బుధవారం బోధనలో దృష్టి పెట్టాలని,శ్రద్ధ,అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాలల్లోని తరగతి గదులు, వంట గది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

**అంగన్వాడీ కేంద్రం సందర్శన**

నగునూరు అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.అంగన్వాడీలో 2లో

## తెలంగాణను అన్ని రంగాల్లో వెనక్కి నెడుతున్నారు

**మొదటి పేజీ తరువాయి...** కార్డులు పట్టుకొని వారిని ప్రశ్నించాలన్నారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచి ప్రజలకు కాంగ్రెస్ హామీల మోసాలను వివరించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడుగేందు కు వచ్చినప్పుడు ఈ బాకీ కార్డు చూపించి నీలదీయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అభివృద్ధి అంటే మోసం కాదని,ప్రజల నమ్మకం అంటే హామీల ను అమలు చేయడనున్నారు.కేసిఆర్ మార్గదర్శకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని, మోస పూరిత కాంగ్రెస్ పాలనకు ఇక తావు ఇవ్వకూడదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజాప్రతి నిధులు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటిష్టమైన ప్రణాళికతో స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణ

**మొదటి పేజీ తరువాయి...**స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి పై అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ సెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎసిపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అనులుపరచాలని సూచించారు. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సంబధిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించే ఫ్లాగ్ డే కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్లలో విధిగా నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు, విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్, దుర్గ ,దసరా, బతుకమ్మ పండగలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ కాజా గౌడ్, డిఎస్పిలు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## "బుధవారం బోధన"కు ప్రాధాన్యత ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి...** భోజనం చేస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి పిల్లల హాజరు పెంచాలని ఆదేశించారు.

**పల్లె దవాఖాన సందర్శన**

నగునూర్ "పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవల పట్ల గ్రామస్తులందరికీ అవగాహన కల్పించి, నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ ఉన్నారు.

# ఉచిత హృదయ శిబిరం ఏర్పాటు అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి...** ఇలాంటి అవకాశా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని కొండపాకలో గల వారి ఆస్పత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్యపరీక్షలు, ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కొండపాక ఆసుపత్రి నిర్వహణ ప్రతినిధి



శర్మ, ఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా. హేమంత్, డా. శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెలినెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, సార్తెపు భూమేశ్వర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టు విచారణ నేటికీవాయిదా

**-షెడ్యూల్ ప్రకారమే స్థానిక**
**-ఎన్నికలకు ఈ సి కసరత్తు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 8 :**

స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేయట్టిన జిఓ 9 చెల్లదంటూ రెడ్డి జాగ్రతి కి చెందిన వారు హై కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై బుధవారం విచారణ చేపట్టి గురువారం సాయంత్రం కు వాయిదావేసినప్పటికి ఈ సి ఇదివరకే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నేడు ఎన్నికలనోటిఫికే షన్ విడుదల చేసి నామినేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లుతెల్సింది.జిఓ9పై స్టేఇవ్వాలని పిటిషనర్తరపు న్యాయవాది కోరినా స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది.దీనితో ఎన్నికల నోటిఫికేషన్కు లైన్ క్లియర్ అయినట్లయింది.దీనితో 565 మండలాల్లో, 5,749 ఎంపీటీసీ, 12,733 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసి సిద్దమైంది. కాని నేటి విచారణ అనంతరం కోర్టు ఎలాంటి తీర్పుఇవ్వనుందో తెలియని పరిస్థితి.తమకే అను కూలంగా తీర్పు ఉంటుందని ప్రభుత్వం నమ్మకంతో ఉంది. అయితే ఈ తీర్పుపై పిటిషనర్ల కు అనుకూలంగా తీర్పు రాకపో తే తిరిగి సుప్రీం కోర్టుకు వెళ్లే అవకాశం లేకపోలేదు.ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడం, దీనికి కోర్టు ఎలాంటి అభ్యంతరం చెప్పక పోవడం తో నోటిఫికేషన్ విడుదల చేయాల్సిన పరిస్థితి నెలకొంది.అక్టోబర్ 9 నోటిఫికేషన్ తోపాటు మొదటివిడత ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ మొదలు కానుంది. ఈ నెల 11 సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ ముగియ నుంది.ఎన్నికలు జరుగుతాయో లేదోనన్న అనుమానంతో ఆశావహులు గందరగోళంలో పడి ఎన్నికలకు సిద్ధం కాకుండా మీనమేషాలు లెక్కపెట్టడం, రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికను చేపట్టక పోవడం, సమయం తక్కువగా ఉండడంతో మొదటి విడతలో కొంత ఇబ్బంది కలిగే పరిస్థితి నెలకొంది. మొదటి విడతలో ఈనెల15న ఉప సంహరణ తోపాటు,పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన,23న ఎన్నికనిర్వహణఉండనుంది. రెండవ విడతఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేటన్లు ఈనెల 13న,ప్రారంభం కాగా 27న ఓటింగ్ జరగనుంది. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉంటుంది.గ్రామ సర్పంచ్ ఎన్నికలు ఈనెల 17 నుండి 19 వరకు మొదటి విడత నామినేషన్లు ఓటింగ్ 31న, రెండవవిడత 21 నుండి 23 వరక నామినేషన్లు ఓటింగ్ నవంబర్ 4న, మూడవవిడత ఈనెల 25 నుండి 27 వరకు నామినేషన్లు ఓటింగ్ నవంబర్ 8 న జరగనున్నాయి.

# పార్టీలో రెండు పంథాల మధ్య జరుగుతున్న పోరాటం వాస్తవమే

**-సికాస కార్యదర్శి అశోక్**

**చురకలు ప్రత్యేక ప్రతినిధి,**మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోను (అభయ్) శాంతి ప్రతిపాదనను సికాస సమర్థిస్తున్నదని సింగరేణి కార్మిక సామఖ్య సి కా స కార్యదర్శి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాలుగా పార్టీలో రెండు పంథాల మధ్య ఘర్షణ జరుగుతున్నది వాస్తవమేనని, విప్లవ పార్టీలో రెండు పంథాల మధ్య పోరాటం అభివృద్ధికరమైనదీనని, అనేక కేంద్ర కమిటీ సమావేశాలలో పార్టీ అవలంభిస్తున్న వ్యూహం ఎత్తుగడల గురించి లోతైన చర్చలు జరిగినప్పటికీ వాటిని మార్చుకోవడంలో కేంద్ర కమిటీ మరియు రాష్ట్ర కమిటీలు విఫలం అయ్యాయనేది వాస్తవం అని పేర్కొన్నారు.దీని ఫలితంగా వాస్తవ పరిస్థితులకు పొసగని తప్పుడు ఆచరణ కొనసాగడంతో పార్టీ తీవ్రంగా నష్టపోయిందన్నారు. కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరుడు బస్వరాజు అభయ్ పేరుతో విడుదల చేసిన శాంతిచర్చల ప్రతిపాదనలను, ఆ తరువాత సోను అభయ్ పేరుతో విడుదల చేసిన ప్రకటనలను సైతం కేంద్ర ప్రభుత్వం గుర్తించకుండా పోలీసు ఆపరేషన్లను, ఎన్కౌంటర్లను కొనసాగిస్తున్నదని, ప్రజాస్వామిక దేశం



సింగరేణి కార్మిక సమాఖ్య
(సి.కా.స)

పత్రిక ప్రకటన తేది:08.10.2025

మా పార్టీలో రెండు పంథాల మధ్య జరుగుతున్న పోరాటం వాస్తవమే..

మా కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోను (అభయ్) శాంతి ప్రతిపాదనను సికాస సమర్థిస్తున్నది...

ప్రియమైన ప్రజలారా!

అని భావించే మన దేశంలో భారత ప్రభుత్వం ఇటువంటి మొండి వైఖరిని అవలంభించడం ఏ రకంగానూ సరైనది కాదని పేర్కొన్నారు.దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంలో మా పార్టీ తీవ్రంగా నష్టపోయిన ఈ స్థితిలో ఆయుధాలను త్యజించి రాజ్యాంగ పరిధిలో చట్టబద్ధంగా ప్రజల సమస్యల పై పని చేస్తూనే రాజ్యాధికారం లక్ష్యంగా విప్లవ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడమే సరైన ఎత్తుగడగా సికాస గుర్తిస్తున్నదని పేర్కొన్నారు. మెజారిటీ పార్టీ యూనిట్లు శాంతిని నెలకొల్పడం, సాయుధ పోరాటాన్ని విరమించడం అనే విషయంలో సానుకూల వైఖరిని కలిగి వున్నాయని, ఈ సందర్భంగా సికాస సిబిఎం సోను శాంతి ప్రతిపాదనలను సమర్థిస్తున్నదని అశోక్ పేర్కొన్నారు.పార్టీ యొక్క ఆచరణ పై సుదీర్ఘ కాలం నుండి తెలంగాణ ప్రజలు లోతైన అవగాహన కలిగి వున్నారని,తెలంగాణ ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు. అభ్యుదయ భావాలను ఎల్లప్పుడూ ఆదరిస్తారన్నారు. తెలంగాణ ప్రజల చైతన్యం కారణంగానే సుదీర్ఘ కాలంగా ప్రజాస్వామిక ఉద్యమాలు కొనసాగుతున్నాయని, పార్టీనీ, క్యాడర్లనూ రక్షించుకోవడం కోసం సాయుధ పోరాటం వదిలి చట్టబద్ధ పోరాటాలలోకి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత అనివార్య పరిస్థితుల్లో మేము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ శాంతి ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ నుండి శాంతి ప్రక్రియనూ, సాయుధ పోరాట విరమణను ఆమోదించిన వారు సికాసను సంప్రదించాలని కోరారు.మారిన మెజారిటీ పార్టీ వైఖరిని గమనంలో వుంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాంతిని నెలకొల్పడం కొరకు పార్టీతో శాంతి చర్చలు జరపడానికి చొరవ చేయాలని కోరారు. ఇందు కొరకు సానుకూల వాతావరణం ఏర్పర్చాలని కోరారు. ప్రభుత్వం తమవైపు ప్రతినిధి వర్గాన్ని ప్రకటిస్తే మా పార్టీ వైపు నుండి త్వరలోనే ప్రతినిధులను ఏర్పాటు చేసి ఆయుధాలను త్యజించి, శాంతియుతం గా చట్ట పరిధిలోకి పార్టీని తీసుకువచ్చే ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 8 :** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాయికల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయకుండా, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుం దన్నారు. మాజీ సీఎం కేసిఆర్ సకాలం లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరలో మొక్కజొన్నను కొనుగోలు చేశారని ఆమె గుర్తు చేశారు. వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దళారులు రైతులను మోసం చేస్తు న్నారని,రైతు ప్రతి క్వింటాలు రూ.500 నుండి 800 వరకు నష్టపోతున్నార న్నారు.స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతార న్నారని,జగిత్యాల నియోజకవర్గంలో గూలాబీ జెండా ఎగురడం ఖాయమ న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ,మండల అధ్యక్షులు ఎలేటి అనిల్,బర్కం మల్లేష్,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయికుమార్,మహేష్ గౌడ్, మహేందర్,మాజీ కో ఆప్షన్ సోహెల్, మాజీ ఎంపీటీసీ రాజేందర్గౌడ్, నాయ కులు రామచంద్రం,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 8 :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని విజయపురి 2 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు,బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారం లో ఆకుకూరలు,కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలో ఒక పూట చిరు ధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా చూసు కోవాలని పేర్కొన్నారు.ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెరవినియోగం తగ్గించాలని కవిత రాణి సూచించారు.ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చడం వల్ల వ్యాధులబారిన పడకుండా నివారించవచ్చాన్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి శిరీష వివరిస్తూ పౌష్టికాహారం తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ, ఆశ కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలి

**-హెల్త్ సూపర్వైజర్ సుశీల**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (08) :** బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలనిహెల్త్ సూపర్వైజర్ సుశీల అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో అంగన్వాడీ కేంద్రలలోపోషన్ మహా కార్యక్రమం,తల్లిపాల గురించి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హెల్త్ సూపర్వైజర్ సుశీల పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలని మంచినీళ్లు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,తల్లులు ఆకుకూరలు ప్రతిరోజు ఒక గుడ్డు పాలు తీసుకోవాలి.తల్లి బిడ్డ ఇద్దరు సురక్షంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వై సంజీవరాణి, సుందరగిరి గంగామని,ఆశాలు వద్దేపల్లి రజిత, బక్కురి జ్యోతి,ఆయాలు పారపల్లి విమల, గుండు శ్యామల,మహిళలు కంఠం మానస, సాయిరాణి, కంఠం రమ్య, బైన జలజ, కోటి రాధా, కంఠం నవ్య,బూస మనిషా,దుద్దుల సుమలత, మట్టెల రామలత,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 8 :** రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన సమావేశంలో గత భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తహసీల్దార్ల ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ ఎస్సార్ తేడా ఉన్న సర్వే నెంబర్ల మీద క్షేత్ర, స్థాయిలో మరియు రికార్డు పరంగా విచారణ చేసి సరి చేయాలనీ, సాధబైనమా కేసులను పరిష్కరించాలని, అసైన్మెంట్ కేసుల్లో ఎంక్వైరీ పూర్తి చేయాలని, కోర్టు కేసుల్లో ఉన్న భూముల విషయంలో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. భూసేకరణ విషయంలో తొందరగా అవార్డు చేయాలని, ఫారెస్ట్ మరియు రెవెన్యూ వివాదాలు జాయింట్ సర్వే చేసి పరిష్కారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, అసైన్డ్, ఇరిగేషన్, భూదాన్, వక్స్, ఎండోమెంట్, శిఖం భూములకు జీఐఎస్ బేస్డ్ సర్వే మ్యాప్ తయారు చేసి సంబంధిత సైట్లో అప్లోడ్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా తహసీల్దార్లు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో కన్నుమూసిన తెలంగాణ వాసి



**చురకలు విలేకరి,మల్లాపూర్, అక్టోబర్ 8 :** ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణకు చెందిన ఒకరు గుండెపోటుతో చనిపోయారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ తండాకు చెందిన లకవాత్ రమేష్ (40) గత కొన్ని రోజుల క్రితం ఉపాధి కోసం దుబాయి వెళ్లాడు. అక్కడే ఒక కంపనిలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రమేష్ తన గదిలో ఉండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించినట్లు దుబాయ్ లోని తన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య పద్మ,కుమార్తె,కుమారుడు ఉన్నారు.ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి త్వరగా తరలించాలని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 8 :** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా సైన్స్ డ్రామా లో ఉత్తమ ప్రతిభ ను కనభర్చిన కల్లెడ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల పై ప్రశంసల జల్లు కురిసింది.శాస్త్ర సాంకేతికత ప్రధాన అంశంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్ లో సైన్స్ డ్రామా పోటీలు జరిగాయి. ఇందులో కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కల్లెడ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు అదే రోజు జిల్లా విద్యాధికారి రాము చేత శభాష్ అనిపించుకొన్న విద్యార్థులకు స్థానికుల నుంచి ప్రశంసల జల్లు కురిసింది.ఆ గ్రామ సర్పంచ్, పి.ఏ.సి.సి చైర్మన్‌లతో పాటు పలువురు విద్యార్థులను అభినందించారు.బుధవారం పాఠశాలలో హెచ్.ఎం. స్వరూపారాణి, సైన్స్ టీచర్ చిక్కుల రమేష్, గంగారెడ్డి తోపాటు టీచర్స్ శ్రీకళ, రాధాలక్ష్మి, స్వర్ణలత, కల్పన, లావణ్యలు విద్యార్థులను శాలువా కప్పి అభినందించారు.

## ప్రశంస పత్రాలను అందుకున్న సిఐ,ఎస్ఐ



**చురకలు ప్రతినిధి, కోరుట్ల,అక్టోబర్ 8 :** గడిచిన వినాయక చవితి, నిమజ్జనం బందోబస్తు, దసరా, జమ్మిపూజ, బతుకమ్మ పండుగల సందర్భాలలో కోరుట్ల టౌన్, రూరల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించడంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరుట్ల పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ బి.సురేష్ బాబు, ఎస్సై ఎం.చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ గంగాధర్‌ను ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలు అందించారు. భవిష్యత్తులో జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కూడా ఇదే విధంగా శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.



# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

## -కోరుట్లలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 8 :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పైన దాడి చేసిన లాయర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కుల వివక్ష కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత ఉన్నంత వ్యక్తుల కు ఎక్కడో ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరగడం దేశంలో జరుగుతున్న పరిణామాలకు నిదర్శనం అన్నారు. దేశంలోని మను వాదులు దళితులను అనుగదొక్కాలని కోణంలోని ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఇతర రంగాలలో ఉన్న వారిని అవమానించడం కొనసాగు తున్నాయని అన్నారు. దళితులను అవమానిస్తే యావజ్జివ కారాగారా శిక్షణ, ఉరిశిక్ష అమలు అయ్యే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన మూరు?డైన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, ఇంద్రాల హరీష్, పొట్ట లక్ష్మణ్, సామల దశరథం, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, మైస అనంతరావు, చిట్యాల లచ్చయ్య, దామ శ్రావణ్, మైస నవీన్, కల్లూరి దేవయ్య, ఐలాపూర్ లక్ష్మణ్, దామ ఆనంద్, గంగాధర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో భారీ అవకతవకలు

## -జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుల రంజిత్ వినతి

**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 8 :** జగిత్యాల జిల్లాలో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లులలో వడ్ల నిల్వలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుల రంజిత్ ఆరోపించారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లుతూ ఆయన మంగళవారం వినతిపత్రం సమర్పించారు. రెండు సీజన్‌లలో బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, జగిత్యాల జిల్లాలో గత రెండు సీజన్లుగా..2022-23 వేసంగి, 2024-25 వర్షాకాలం, 2024-25 వేసవి సీజన్‌లకు సంబంధించిన బియ్యం బకాయిలు, టెండర్ ప్యాడి డబ్బులు ఇప్పటికీ చెల్లించని మిల్లర్లు ఉన్నారని ఆయన ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. బకాయిలు చెల్లించని మిల్లర్లపై చర్యలు అవసరం తీసుకోవాలని, ఈ విధంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు నిలిపి వేయడం ద్వారా ప్రజా ధనానికి నష్టం కలుగుతోందని ఆకుల రంజిత్ కలెక్టర్‌కు వివరించారు. అవకతవకల్లో పాలుపంచుకున్న మిల్లర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజా ధనం వృథా కాకుండా రక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకపై వడ్ల కేటాయిం పులు చేయేటప్పుడు కూడా గత బకాయిలు చెల్లించిన మిల్లర్లకే వడ్ల అలాట్మెంట్ ఇవ్వాలని, బకాయిలు ఉన్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్లు ఇవ్వ రాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ధనాన్ని కాపాడాలన్న ఆవశ్యకత ఉందని, ప్రభుత్వం రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసేందుకు కోట్ల రూపాయ లు వెచ్చిస్తోందని, ఆ ధనం మధ్యలో మిల్లర్ల వద్ద ఇరుక్కుపోవడం వల్ల



రైతులకు, ప్రభుత్వానికి నష్టం కలుగు తోందని ఆకుల రంజిత్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే దీనిపై విచారణ జరిపి, బాధ్యులైన మిల్లర్ల నుంచి బకాయిలు రాబట్టి ప్రజా ధనం రక్షించాలని ఆయన కోరారు. ఈ వినతిపత్రం ప్రతులను రాష్ట్ర ముఖ్య మంత్రి, చీఫ్ సెక్రటరీ, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ (పౌరసరఫరాలు), జిల్లా పౌరసరఫరాల అధికారి, శాఖ మేనేజర్‌లకు పంపినట్లు ఆకుల రంజిత్ తెలిపారు. ఇలాంటి అవకతవకలు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. జగిత్యాల రైస్ మిల్లర్ల అవకతవకల అంశంపై జిల్లా పరిపాలన కఠిన వైఖరి తీసుకోవాలని ఆకుల రంజిత్ కోరడం చర్చనీయాంశంగా మారింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందు ఈ బకాయిల అంశం పరిష్కారం కాకపోతే, రైతులకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనా



**చురకలు విలేకరి, బీర్‌పూర్, అక్టోబర్ 8 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో పోషణ మాస ఉత్సవాలలో భాగంగా షెడ్యూల్ ప్రకారం తల్లిపాల ప్రాముఖ్యత పౌష్టికాహారం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి బుధవారం తల్లులకు గర్భిణీలకీ ఐసీడిఎస్ సూపర్ వైజర్ శైలజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు భోజనంలో ఒక పూట చిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు రమాదేవి విజయలక్ష్మి, గంగలక్ష్మి ఏ ఎన్ ఎం లు, ఆయాలు ఆశలు, గర్భిణీలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీఫర్ స్పీడ్ జస్టిస్ ఆధ్వర్యంలో సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 :** స్థానిక జ్యోతి నగర్ లోని సీనియర్ న్యాయవాది కుసుంబ కృష్ణ రావు ఇంట్లో సొసైటీ ఫర్ స్పీడ్ జస్టిస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కుసుంబ కృష్ణ రావు, తుమ్మెనపల్లి లక్ష్మణ్ రావు ఆధ్వర్యం లో ఇటీవల న్యాయ శాస్త్రం లో గోల్డ్ మెడల్ సాధించిన మనకొండూరు మండలము పచ్చునూరు గ్రామానికీ చెందిన కాసిరెడ్డి రోహన్ రెడ్డి కి, కరీంనగర్ కోర్టు లో లీగల్ రిపోర్టర్ గా జిల్లా అవోప వైస్ ప్రెసిడెంట్ గా, డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తున్న కొత్త ప్రకాశ్ కు, బార్ అసోసియేషన్ మాజీ ఈసి బెజ్జంకి శ్రీకాంత్ లకు శాలువ, బొకే లతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుసుంబ కృష్ణ రావు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు అందరి సహకారం, ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గంజి స్వరాజ్ బాబు, గడ్డం లక్ష్మణ్ , బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్, పెంచాల ప్రభాకర్ రావు, ఎం సత్యనారాయణ, పెంచల లక్ష్మణ్ రావు, రాచకొండ ప్రభాకర్ , సిహెచ్ కిరణ్ కుమార్ , వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

## -రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని

## -మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి

## -స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

## -హాజరైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 08 :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని ఆదేశిం చారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నేడు (గురువారం ఈ నెల 9వ తేదీన) ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని సూచిం చారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురిం చాలని అన్నారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసర మైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి



బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.

**జిల్లాలో మొదటి ఫేజ్ లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఏరాట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లాలో మొదటి ఫేజ్ లో 6 జడ్పీటీసీలు, 70 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఆర్ఓ, ఏఆర్ఓలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, నోడల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సిఈఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 :** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు రాజకీయపార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం,వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి



సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్,బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్,సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 8 :** రామగుండం కార్పొరేషన్ గోదావరిఖనిలో బుధవారం సదాశియ ఫౌండేషన్ వార్షికోత్సవం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని సదాశయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్,లింగమూర్తి,సాన రామకృష్ణారెడ్డిలో తెలిపారు. సిమ్స్,గోదావరిఖనిలో, సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం ..నేత్ర అవయవ శరీర దాతల కుటుంబ సభ్యులకు అతిథులచే సత్కారం.. 2.10.2008 పవిత్ర గాంధీ జయంతి రోజున,శరీర నేత్ర దాన స్ఫూర్తిప్రదాతలు కాళోజీ,అశోక్ కుమార్ ఆదర్శంతో,కోల్ బెల్ట్ ఏరియాలో ఆవిర్భవించినది సదాశయ ఫౌండేషన్ (సదాశయ ఆర్గాన్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ, రిజిస్టర్ నెంబర్ 928/2008). నేత్ర,అవయవ,శరీర,చర్మ దానం ముఖ్య లక్ష్యంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ సమాజ సంక్షేమం కోసం కృషి చేస్తున్నది. గత 17 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో సదాశయ



ఫౌండేషన్ చేస్తున్న కృషి ఫలితంగా ,మరణించిన కుటుంబ సభ్యులవి 90 మంది అవయవ దానం ,153 మంది శరీర దానం,1545 నేత్ర దానం చేసి మానవ మనుగడకు తోడ్పడడం జరిగింది. 1600 పైన అవగాహన సదస్సులు నిర్వహించగా 60వేల వరకు ఈ దానాలకు ముందుకు రావడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ అవయవ దానం అవశ్యకత గుర్తించి 2008 నుండి కృషి చేస్తుండగా , నాలుగు సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అవయవ దాన ప్రాధాన్యత గుర్తించి 2012 లో జీవన్ దాన్ సంస్థను ఏర్పాటు చేసింది. సదాశయ ఫౌండేషన్ 2008 నుండి అవయవ,శరీర నేత్ర దానాలపై నిర్విరామ కృషి ఫలితంగా, ఈ సంవత్సరం అవయవ దానంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానం సాధించడం మనందరికి గర్వకారణం. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా అవయవ శరీర నేత్ర దానాలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలుచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిస్తున్నాము. అవయవ దానంలో అగ్రస్థానం దక్కించుకున్న తెలంగాణ రాష్ట్రం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవయవ దాతల కుటుంబాలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కంటె మెరుగైన ప్రోత్సాహకాలను,మన రాష్ట్రం అవయవ దాతలకు,స్వచ్ఛంద సంస్థలకు అందిస్తే మరింత ఉత్సాహంగా కృషి చేసే అవకాశం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే బయట మార్కెట్లో ఎన్ని డబ్బులు పోసినా దొరకని మానవ సంజీవినులైన అవయవాలు, మరణానంతరం మట్టిలో వృదా పోనీయకుండా,శ్రీలంక,ఫ్రాన్స్,ఆస్ట్రియా, బ్రెజిల్, స్పెయిన్ దేశాల మాదిరిగా మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని కోరుతున్నాం. ప్రతి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర శరీర అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులను సత్కరించిన విధంగానే,ఈ సంవత్సరం 9.10.25 రోజు 2023-2025 అక్టోబర్ వరకు నేత్ర అవయవ శరీర దానం చేసిన మొత్తం 310మంది దాతలలో 12మంది శరీర,5 మంది అవయవ ,293 మంది నేత్రదాతల కుటుంబాలను ఆతిథులచే సన్మానించడం జరుగుతుంది. కావున దయచేసి దాతల కుటుంబాలు, సదాశయ ఫౌండేషన్ మిత్రులు, సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాము.

# ఇద్దరు దుండగులు గీతపై దాడికి ఎందుకు దిగినట్లు

**-ఖర్చీప్‌తో ఎందుకు ముక్కు మూశారు**
**-ఇద్దరు దుండగులు వారివెంట మనిషి నిలువెత్తు ప్లాస్టిక్ కవర్, పట్కార్, విద్యుత్ వైర్ ఎందుకు వెంట తెచ్చుకున్నట్టు**
**-దాడిపై గీత పిర్యాదు,,,,,?**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రాపెల్లి గీత భర్త కృష్ణకాంత్ లేని సమయంలో వచ్చిన దుండగులను ఇంటి వెనుకాల ఉన్న ప్రత్యక్ష సాక్షులు నిలదీస్తే తాము కృష్ణకాంత్‌తో కలిసే వచ్చామని చెప్పినట్లు వారు చెబుతున్నారు. కృష్ణకాంత్‌తో కలిసి సిరిసిల్లకు చెందిన



సాంచాలు నడిపే ఇద్దరు వ్యక్తులు కుసుమ గణేశ్,గాజుల మల్లేశం గీతపై దాడికి ఎందుకు దిగినట్లు రూ. 30వేలకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పిస్తామని సర్టిఫికెట్ ఇప్పించకుండా మిగతా రూ. 23వేల కోసమే గీత వద్దకు వచ్చారా? వస్తే గీత భర్త కృష్ణకాంత్ లేని సమయంలో ఎందుకు వచ్చినట్లు ? చోరీకి వస్తే మెడలో ఉన్న బంగారు గొలుసును వదిలి ఏకంగా మత్తమందు లాంటిది ఖర్చీప్‌లో పెట్టి ఎందుకు ముక్కు మూశారు? గొంతు నులిమే ప్రయత్నం చేశారు. ఇద్దరు దుండగులు వారివెంట మనిషి నిలువెత్తు ప్లాస్టిక్ కవర్, పట్కార్, విద్యుత్ వైర్ ఎందుకు వెంట తెచ్చుకున్నారు. ముక్కు మూసేటప్పుడు చేతికి గ్లౌజెస్ ఎందుకు ధరించారు? దుండగులు వారే వచ్చారా? వారి వెనక ఇంకెవరైనా ఉన్నారా? అనే అనుమానాలను ప్రత్యక్ష సాక్షులు వ్యక్తం చేశారు.

**దాడిపై గీత పిర్యాదు....**

మేరకు కుసుమ గణేశ్, గాజుల మల్లేశంలపై ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు,జరిగింది ఒకటైతే ఫిర్యాదు మరొకటా అని ఈ సంఘటనపై గ్రామస్తులు కాలనీ వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఈ సంఘటనపై పోలీసులు లోతుగా సమగ్రావిచారణ చేసి నిగ్గు తీల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## తపాలా సేవలను తెలుసుకున్న షైన్ స్కూల్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి,హనుమకొండ అక్టోబర్ 08 :** హనుమకొండ లోని షైన్ ఉన్నత పాఠశాల ఎలైట్ క్యాంపస్ రాంనగర్ విద్యార్థులు ఫిలాటెలి డే సందర్భంగా స్థానిక తపాలా కార్యాలయంను సందర్శించి అక్కడ పోస్టల్ స్టాంప్లను తిలకించి తపాలా సేవలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి మూల రమాదేవి,పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్,పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ డైరెక్టర్లు కవిత,రమ ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 8 :** పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల టెండర్లకు ఆహ్వానం పలకడం జరుగుతుందని మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్ తెలిపారు. రిటైల్ మద్యం దుకాణాలకు 2025 -27 సంవత్సరానికి గాను ఈ టెండర్లకు ఆహ్వానం పలకడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు తో పాటు మూడు లక్షల రూపాయల డీడీ లేదా చాలాను మరియు దరఖాస్తుదారుడి మూడు ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ పాన్ కార్డు జిరాక్స్ రిజర్వేషన్ కలిగిన షాపుల కోసం కుల ధ్రువీకరణ పత్రం స్వీయ ధ్రువీకరణతో దరఖాస్తు ఫామ్ కి జత చేసి సమర్పించాలని అన్నారు. ఈనెల 18వ తేదీ 5 గంటల వరకు చెల్లించవచ్చని అన్నారు. మంథని ఎక్సైజ్ సిఐ పరిధిలోని 15 షాపులకు జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం ఎల్ఐసి భవనం ఎదురుగా పెద్దపల్లిలో స్వీకరించబడును అని తెలిపారు.

## గుండెపోటుతో యువకుడి మృతి

**-నారాయణపూర్‌లో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన కూడెల్లి పర్శ రాములు గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య వినోద,కుమారుడు రిత్విక్ ఉన్నారు. పర్శరాములు మృతితో నారాయణపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. గుండెపోటుతో మృతి చెందిన పర్శరాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు కుటుంబ సభ్యులు కోరారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 08 :** మాజీమంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లారెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గన్నమనేని సుధాకర్‌రావు హైదరాబాదులోని తన నివాసానికి వెళ్లి కలువగా జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు మరిన్ని జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో బాగుండాలని కెటిఆర్ ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావుకు సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

**-గ్రేడ్ ఏ రకానికి రూ.2389**
**-కామన్ రకానికి రూ.2369**
**-ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 08 :** వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025-26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు,ఐకేపీ, పీఏసీఎస్,మెప్మా,డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు,ప్యాడీ క్లీనర్లు,తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389,కామన్ రకానికి రూ. 2369 నిర్ణయించిదని వెల్లడించారు. ధాన్యం సేకరణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కీలకమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన ధాన్యానికి టోకెన్లు జారీ చేసి, రైతుల నుంచి సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలో రైతుల భూమి సర్వే నంబర్, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? బ్యాంక్ ఖాతా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యం తరలింపు, దించు కోవడంలో ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ నున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79,ఐకేపీ ఆధ్వర్యంలో 144, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**అందుబాటులో పరికరాలు**

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు డిజిటల్ కాలిపర్స్, అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గన్ని సంచులు, ధాన్యం తరలింపు, రైస్ మిల్లుల్లో ధాన్యం దించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని కోరారు. సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


# బిజెపిలో చేరినఎల్లారెడ్డిపేట మండల యువకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండల లోని పలు గ్రామాల యువకులు బిజెపి పార్టీలో చేరారు. జిల్లా బీజేపీ పార్టీప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలోఎల్లారెడ్డిపేట గ్రామం నుండి అల్లం నవీన్,లింబాద్రి, ప్రవీణ్,నేవూరి శ్రీనివాస్ రెడ్డి,చందనం రామకృష్ణ, పెద్దవేని వెంకట్తో పాటు పలువురు యువకులు,బుగ్గ రాజేశ్వర తండా గ్రామానికి చెందిన భాను,శ్రీధర్, అరవింద్, రాజేష్, భూక్య మహేష్, బానోతులక్ష్మి తో పాటు పలువురు యువకులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిసమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారందరికీ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై, నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పట్ల నమ్మకంతో బీజేపీ పార్టీలో చేరినట్లు పలువురు యువకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి,జిల్లాలో కాషాయ జెండా ఎగరవేయడానికి పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిజెపిలో చేరినట్లు మండల బీజేపీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి ముద్దుల బుగ్గారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చందుపట్ల లక్ష్మారెడ్డి ,పట్టణ బిజెపిఅధ్యక్షులు గంటా బాలకిషన్, మండల బీజేపీ కార్యదర్శులునంది నరేష్,దాసరి గణేష్,చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్ నాయక్, కృష్ణ హరి తోపాటు పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

**-ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ పెద్దపల్లి,అక్టోబర్ 08 :** తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపు నకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి)కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్స్లు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. వివరాలకు అధికారిక వెబ్సైట్ https://tgbcl.telangana.gov.in/ts/index.php/site/loginను లేదా వివరాలకు డి.పి.ఈ.వో....8712658814, ఎస్.హెచ్.ఓ పెద్దపల్లి... 8712658817,ఎస్.హెచ్.ఓ రామగుండం..8712658818,ఎస్.హెచ్.ఓ సుల్తానాబాద్... 8712658819, ఎస్.హెచ్.ఓమంథని...8712658820 నెంబర్లలోసంప్రదించాలని, కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 8 :** ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల పోశాలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర మల్లేష్ ,లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి

**-జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**




**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 08 :** మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం తన హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జి) రాధిక జైస్వాల్ గారు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని" పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు శ్రీ.డా.ప్రవీణ్, ఎస్సై శ్రీ.రాహుల్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.పద్మావతి మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానం ఇద్దరికి చూపునిస్తుంది



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 8 :** నేత్రదానం ఇద్దరికీ చూపును ఇస్తుందని సదాశాయ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లో నేత్రదాత కోటగిరి లక్ష్మయ్య సంస్మరణ సభను కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై లింగమూర్తి అవగాహన కల్పించి , ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన వారి కుమారులు కోటగిరి రాజయ్య, కొమురయ్య,సదయ్య,రాము లకు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారులు నూక రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లో ఎండగడతాం

**-మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**-"కాంగ్రెస్ బాకీ కార్డు " ను సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విడుదల చేసిన బోయినపల్లి వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజల్లో ఎండగడతామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.బుధవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో " కాంగ్రెస్ బాకీ కార్డు"ను వినోద్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దాదాపు 420 హామీలను ఇచ్చిందని, హామీల అమలు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ ఇతర ఎలాంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను నిలదీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వినోద్ కుమార్ సూచించారు.కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని అనుమతి తీసుకుని ప్రతి ఆడబిడ్డకు, వారి కుటుంబ సభ్యులకు వివరించి కాంగ్రెస్ మోసాలను ఎత్తిచూపుతామని వినోద్ కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల్లో వెళ్లి ఓటు అడిగే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేకుండా పోతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరస్కరించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వినోద్ కుమార్ తెలిపారు. మోస పోయేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు కాబట్టే ఆచార సాధ్యం కానీ మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పారని వినోద్ కుమార్ గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ మోసాలు ఇక సాగవు అని, వాస్త వాలు ప్రజలు గ్రహించారని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడబిడ్డకు రూ.. 2,500 ఇస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా నయా పైసా ఇవ్వలేదని,ఈ లెక్కన ప్రతి ఆడ బిడ్డకు కాంగ్రెస్‌ప్రభుత్వం రూ.55,000 బాకీ పడిందని వినోద్‌కుమార్ తెలిపారు.వృద్ధులకు అదనంగా 2000 రూపాయలు పెన్షన్ ఆధారంగా ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఈ లెక్కన ఒక్కొక్క వృద్ధునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ఒకొక్క వికలాంగునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ప్రతి ఇంటికి తులం బంగారం బాకీ పడ్డారని వినోద్‌కుమార్ వివరించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని, జెఏసి చైర్మన్ గా ఉన్న కోదండరాం ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీల లెక్కలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఇప్పుడు వస్తే ఆ ఉద్యోగాలు లెక్కలు కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని వినోద్ కుమార్ అన్నారు. రైతు బీమా, రైతు భరోసా అమలు జాడ లేకుండా పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రవీణ్,మాజీ లైబ్రరీ చైర్మన్ శంకరయ్య, సెస్ చైర్మన్ చికల రామారావు,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు శ్రీనివాసరావు ,నారాయణ రావు,లక్ష్మీనారాయణ,హరిచరణ్రావు, మాజీ జడ్పీ చైర్మన్ అరుణ,మాజీ మున్సిపల్ చైర్మన్ కళాచక్రపాణి,మనోహర్ రెడ్డి,వివిధ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,సీనియర్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మోగిన స్థానిక ఎన్నికల నగారా

**-హీటెక్కిన రాజకీయం**

**-నేటి నుండి నామినేషన్లే**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

ఒకవైపు స్థానిక ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వ జీవో, మరోవైపు కోర్టులో కేసు.. సుప్రీంకోర్టు నుండి హైకోర్టుకు, హైకోర్టులో వాదనలు, కోర్టు ఏం చెబుతుందోనని ఆత్రుత.. ఇలాంటి ఉత్కంఠ నడుమ మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నగారా మోగనే మోగింది. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. గురువారం నోటిఫికేషన్ రానుంది. 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు నామినేషన్లు, 12న పరిశీలన, 16 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం, 23న ఎన్నికలు, నవంబర్ 11న ఓట్ల లెక్కింపు చకచకా జరిగిపోనున్నాయి. అధికార యంత్రాంగం ఎన్నికలకు సర్వం సన్నద్ధం చేస్తోంది. అయితే మళ్లీ కోర్టు ఏమైనా చెబుతుందా? ఎన్నికలను ఆపాలని ఆదేశాలు ఇస్తుందా? అన్నది ఉత్కంఠను రేపుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఇప్పటికే అభ్యర్థుల విషయంలో ఒక క్లారిటీ కి వచ్చిన నియోజకవర్గ ఇన్చార్జీలు బీఫారాలు ఇచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారు. రెండు వారాలపాటు గ్రామాల్లో స్థానిక ఎన్నికల ప్రచారంతో సందడి నెలకొననుంది.

## ఎస్సీ సంక్షేమ అధికారికి వినతి పత్రం అందజేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 8 :** బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత పాఠశాలలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్సీ సంక్షేమ అధికారికి వినతిపత్రం సమర్పించారు. జమ్మికుంట మాస్టర్స్, ఎస్ వి, విద్యోదయ, న్యూ మిలీనియం, హుజురాబాద్ లోని మాంటెస్సోరి టెక్నోపాఠశాలల డైరెక్టర్లతో కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ..పిల్లలకు సంబంధించిన ఫీజులు ప్రభుత్వం నుండి అందలేదని, దీంతో పిల్లల పుస్తకాలు, భోజనం ఖర్చులు యజమాన్యానికి భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువులకు అప్పులు చేస్తున్నామని, దసరా సెలవులు తర్వాత పిల్లలను స్కూల్ లోకి రానివ్వడం లేదని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యాజమాన్యాలకు చెల్లించాల్సిన విద్యార్థుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 8 :** ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అసభ్య పదజాలంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దూషించారని ఆరోపిస్తూ అందుకు నిరసనగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎంఆర్పిఎస్ నాయకులు బుధవారం దహనం చేశారు. ఖబర్దార్ పొన్నం.. మాదిగలతో చలగాటమా.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం లో మాదిగల ఓట్లతో గెలిచిన మంత్రి పొన్నం వాపును చూసి బలుపు అనుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు ఇంజం వెంకటస్వామి, రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, దేవునూరి రవీందర్, అంబాల రాజు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వేడెక్కిన హుజురాబాద్ రాజకీయం

**-హుజురాబాద్ జెడ్పిటిసి అభ్యర్థులు ఎవరో?**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 8 :** స్థానిక ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో హుజురాబాద్ రాజకీయం వేడెక్కింది. హుజురాబాద్ ఎంపీపీ స్థానం జనరల్ రిజర్వేషన్ రాగా, జడ్పిటిసి స్థానం మాత్రం జనరల్ మహిళకు కేటాయించబడింది. దీంతో ప్రస్తుతం తాజా ఎంపీపీగా ఉన్న ఇరుమళ్ళ రాణి సురేందర్ రెడ్డి, ఎడవెల్లి మంజుల కొండాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి సతీమణి బిఆర్ఎస్ పార్టీ తరపున టికెట్లు ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎవరికి మద్దతు ఇస్తారనేది చర్చనీయాంశమైంది. జరుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున సింగాపురం గ్రామానికి చెందిన గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి, కౌరు రజిత సుగుణాకర్ రెడ్డి, చెల్పూర్ కు చెందిన నేరెళ్ల మహేందర్ సతీమణి, పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి సతీమణి టికెట్లు ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఎంపీపీ స్థానం కూడా జనరల్ కు కావడంతో జడ్పిటిసి టికెట్లు ఆశించిన వారిని ఏదో ఒక స్థానం నుండి పోటీ చేయించి బరిలో నిలిపే అవకాశం ఉంది. సిరిసపల్లి స్థానం జనరల్ కావడంతో నుండి బిఆర్ఎస్ నుండి ఎడవల్లి కొండల్ రెడ్డి పోటీ చేయడానికి.. అలాగే ఎంపీపీ కావడానికి ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**-మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), అక్టోబర్ 08 :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా




సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురిం చాలని అన్నారు.అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, అక్టోబర్ 14 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు,పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూమొదటి విడతలో పెద్దపల్లి జిల్లాలో 68ఎంపిటిసి,7 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు,ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పూర్తయిందని,నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పట్టిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్,డిపిఓ వీర బుచ్చయ్య, ఆర్డీవోలు గంగయ్య,సురేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా...!



**-మొత్తం జడ్పిటిసి స్థానాలు - 15**

**-మొత్తం ఎంపీటీసీ స్థానాలు -170**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 :** మొదటి దఫా ఎన్నికలు : హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలు (శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి-సైదాపూర్)మొదటి దఫాలో ఈ 6 మండలాల జడ్పిటిసి స్థానాలకు, ఈ ఆరు మండలాల పరిధిలోని 70 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు-తొలివిడత

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9

స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11

పరిశీలన: అక్టోబర్ 12

నామినేషన్ల ఉపసంహరణ-అక్టోబర్ 15

ఎన్నికల తేదీ- అక్టోబర్ 23

ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

# చింతకుంట శాంతినగర్‌లో వినాయకనగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్

**-105 వాహనాలు స్వాధీనం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో మరియు వినాయక నగర్ లో బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 77 బైకులు, 27 ఆటోలు, ఒక ట్రక్ ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:**

సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి



గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

**మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:**

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:**

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , సంజీవ్ , సదన్ కుమార్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## పాత్రికేయ వృత్తికే

# వన్నె తెచ్చిన సురేంద్రపాల్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 8 :** సీనియర్ జర్నలిస్ట్ దివంగత సురేంద్ర పాల్ పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చాడని ఎనిమిదవ కాలనీ చెందిన పాత్రికేయులు కొని ఆడారు. ఆయన సంతాప సభ సందర్భంగా పలువురు మాట్లాడారు.తన చేతి రాతలతో మనిషి జీవితాల తలరాతలు మార్చిన గొప్ప పాత్రికేయుడు సురేందర్ పాల్ అని కాలనీ ప్రెస్ క్లబ్ కన్వీనర్ గసిగంటి రవీందర్ పేర్కొన్నారు బుధవారం కాలనీ ప్రెస్ క్లబ్లో పాత్రికేయులు అందరం కలిసి ఏర్పాటుచేసిన సంస్కరణ కార్యక్రమంలో పాత్రికేయులు అందరూ కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ వివిధ పత్రికల్లో పనిచేస్తూ ఎందరో ప్రజల మనను పొందిన గొప్ప పాత్రికేయుడు సురేందర్ పాల్ అని కొనియాడారు ఆయన లోటు వారి కుటుంబానికి తీరని అయినప్పటికీని వార్తల ద్వారా ఎప్పుడు ప్రజల మధ్యలో ఎల్లప్పుడూ ఉంటాడని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, సాంబమూర్తి, సుధాకర్ రావు, కృష్ణారెడ్డి, అశోక్, మహేందర్ రెడ్డి, నర్సింగరావు, కొమురయ్య, శంకర్, ఓదెలు, శివకుమార్, కనకయ్య ,జాన్ సుందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు